కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
సోమవారం 14, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# నిర్బంధ సర్వే సిగ్గుచేటు

- నాగపూర్ టు అమరావతి నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాల్సిందే..!
- సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ (ప్రజాపంథా), కాంగ్రెస్, టిడిపి, టిఆర్ఎస్ డిమాండ్
- రైతుల పట్ల నిర్బంధాన్ని ఖండించిన అఖిలపక్ష పార్టీలు
- భూ నిర్వాసిత సమస్యలపై 16న కలెక్టరేట్ ముట్టడికి అఖిలపక్ష పార్టీల నిర్ణయం
- అలైన్మెంట్ మార్పుపై జిల్లా ప్రజాప్రతి స్పందించాలి
- భూ నిర్వాసిత జేపీసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్ నేషనల్ కోసం రైతులను నిర్బంధించి బలవంతంగా భూసేకరణ చేపట్టడం సిగ్గుచేటని అఖిలపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. సర్వే సందర్భంగా రైతుల నిర్బంధాన్ని వారు ఖండించారు. నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే వల్ల ఖమ్మం జిల్లాకు ఏమాత్రం ఉపయోగం లేదని వారు తెలిపారు. తక్షణమే జిల్లాలోని ప్రజాప్రతినిధులు దీనిపై స్పందించి, అలైన్మెంట్ మార్పు కోసం కృషి చేయాలని కోరారు. నిర్వాసితుల నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ అలైన్మెంట్ మార్పు చేయాలని ఈ నెల 16న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.




## రైతులను ఉగ్రవాదుల్లా చూస్తారా?: పోతినేని సుదర్శన్ (సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

భూసేకరణ సందర్భంగా ఖమ్మం జిల్లాలోని రఘునాధపాలెం మండలంలో రైతుల పట్ల ప్రభుత్వం చేపట్టిన నిర్బంధకాండ చూస్తుంటే రైతులను ఉగ్రవాదుల్లా భావించినట్టుగా అర్థమవుతుందని వారన్నారు. మిగతా 2లో..



# ఇదేందయ్యా చంద్రం!

- గృహలక్ష్మికి 3రోజులు.. మద్యం దుకాణాలకు 20రోజుల గడువా?
- ఇందిరమ్మ రాజ్యం రాగానే ప్రతి పేదవాడికి రూ.5లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజులు వచ్చాయ్
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

గృహలక్ష్మి పథకం దరఖాస్తుకు 3 రోజులు మాత్రమే గడువిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఇరవై రోజులు గడువు ఇచ్చిందని ఇదేం పద్ధతంటూ తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. గృహలక్ష్మి పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి.. నియమ నిబంధనలు ఏంటి అని వివరించే నాథుడే లేడని విమర్శించారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో ఆ ప్రాంత ముఖ్య నాయకుడు హరినాథబాబు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత వెంకటగిరి రామాలయంలో ప్రత్యేక పూజలు మిగతా 2లో..

## మాట తప్పని, మడమతిప్పని

# చరిత్ర కాంగ్రెస్‌దే

- వెంకటగిరిలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు..

వనం నాగయ్య, కెరటం న్యూస్

దేశంలో, రాష్ట్రంలో ఎక్కడైనా, ఎప్పుడైనా ఇచ్చిన మాటకోసం కట్టుబడి నిలబడి ప్రజల పక్షాన పనిచేసేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమేననీ ఇతర పార్టీల్లాగా కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీసే పార్టీ కాదని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రూరల్ మండలం వెంకటగిరిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును అంచనా వేసుకుని ఓటు వేద్దామని అన్నారు. ఆనాడు 2004 లో రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేశారని మిగతా 2లో..



# నిర్బంధ సర్వే సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి..)

కేవలం కార్పొరేట్ సంస్థలు మరియు కాంట్రాక్టర్ల ప్రయోజనం మేరకే నాగపూర్ టు అమరావతి రోడ్డు తెస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఈ రోడ్డు వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. గతంలో రఘునాధపాలెం, సిరిపురం వద్ద నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు మరియు ప్రజలు ఏకగ్రీవంగా రోడ్డును వ్యతిరేకించాలని వారు గుర్తు చేశారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వాలు వెళుతున్నాయన్నారు. రైతుల పట్ల ఏం చేసినా చెల్లి అనే ధోరణితో ప్రభుత్వాలు ఉన్నాయని ఇది సరైన పద్ధతి కాదన్నారు. రైతుల పట్ల రైతుల ఇండ్ల పైన పడి తెల్లవారుజామునే అరెస్ట్ చేయడం, రైతులని తమ సొంత భూములకు రాకుండా అడ్డుకొని ఎక్కడికి అక్కడికి అరెస్ట్ చేయడానికి వారు తప్పు పట్టారు. భూ నిర్వాసితులకు అండగా విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

**కోట్లు విలువ చేసే భూములకు నామ మాత్రపు పరిహారమా?: పోటు ప్రసాద్ (సిపిఐ జిల్లా కార్యదర్శి)**

శనివారం నాడు భూనిర్వశిత రైతులను నిర్బంధించి బలవంతంగా సర్వే చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. సర్వే చేసిన విధానాన్ని వారు ఖండించారు. కోడుమూరు వందనం గ్రామాల్లో కూడా గతంలో నిర్బంధ సర్వే విధానాన్ని అమలు చేశారని వారు గుర్తు చేశారు. కోట్లు విలువ చేసే భూములకు లక్షల్లో పరిహారం ఇస్తున్నామనడం ఎలా కరక్ట్ అన్నారు. అలైన్మెంట్ మార్క్ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. కలిసి వచ్చే అన్ని శక్తిని కలుపుకొని పోవాలని అన్నారు.

**నాగపూర్ టు అమరావతి హైవే అలైన్మెంట్ ఖమ్మం నగర విస్తరణకు ఆటంకం: గోకునపల్లి వెంకటేశ్వరరావు (సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి)**

నాగపూర్ టు అమరావతి నేషనల్ హైవే కోసం రూపొందించిన అలైన్మెంట్ ఖమ్మం నగర విస్తరణకు ఆటంకంగా ఉందని తక్షణమే అలైన్మెంట్ మార్పు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఖమ్మం నగర విస్తరణ రాబోయే పది సంవత్సరాల్లో పది కిలోమీటర్ల మేరకు అవకాశం ఉందని ఈ రోడ్డు ఖమ్మం కార్పొరేషన్ టచ్ చేస్తూ వస్తుందని ఇది ఖమ్మం నగరం విస్తరణకు ఆటంకంగా ఉందన్నారు ఖమ్మం కలెక్టరేట్ కూడా ఈ రోడ్డు వెలుపలకు వెళుతుందని వారు తెలియజేశారు రైతులపై నిర్బంధ సర్వేని వర్ ఖండించారు ఆందోళన పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటామని తెలియజేశారు. భూ సేకరణ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.

**ప్రత్యామ్నాయం ఉండగా మరో రోడ్డు ఎందుకు?: నున్నా నాగేశ్వరరావు (సిపిఎం జిల్లా కార్యదర్శి)**

కొరవి టు కోదాడ నాలుగు లైన్ల రహదారి నిర్మాణం నడుస్తున్నదన్నారు. దానిని పరిమిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీన్ని పరలోక తీసుకోవడం వల్ల జిల్లాలో ఒక్క ఎకరం కూడా భూసేకరణ చేపట్టాల్సిన అవసరం ఉండదన్నారు. ఇప్పటికే వ్యవసాయరంగం తీవ్రంగా దెబ్బతింటుందని 5000 కోట్లు రోడ్ల పేరుతో పచ్చని పొలాలని గుంజుకోవద్దని తెలిపారు నిర్బంధ సర్వేని ఖండించారు. అలైన్మెంట్ మార్పు కోసం జిల్లాలోని ప్రజాప్రతినిధులు కృషి చేయాలని వారు కోరారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముక్క శేఖర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండ బాల కరుణాకర్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఖాసిం రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ మద్దతుని తెలియజేశారు. రైతు సంఘాల నాయకులు కొండపర్తి గోవిందరావు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు రైతులకు సంఘీభావంగా మాట్లాడారు. ఈ కార్యక్రమములో వివిధ ప్రజా సంఘాల బాధ్యులు మెరుగు సత్యనారాయణ, ఎస్కే జానీమియా, పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, రామాంజనేయులు, యర్రా శ్రీనివాస్ పాల్గొన్నారు. రైతు జేఏసీ నాయకులు ఎస్. నవీన్ రెడ్డి, తక్కెలపాటి భద్రయ్య, వేములపల్లి సుధీర్, వేముల సతీష్, మందన రవీందర్, నాగండ్ల శ్రీధర్, వెంకటయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పని, మడమతిప్పని చరిత్ర కాంగ్రెస్‌దే

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు. అటిగిన వారికి ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. మాట ఇచ్చి తప్పని నైజం కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో, కేంద్రం లో అధికారంలో ఉన్న పార్టీలు అందరినీ మోసం చేసాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎమయ్యాయి కేసీఆర్ అని ప్రశ్నించారు. ఇది సరైన సమయం మంచి నిర్ణయం తీసుకోండని అన్నారు. ప్రజలు, నిరుద్యోగులు,రైతులు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నరు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

# ఇదేందయ్యా చంద్రం!

(మొదటిపేజీ తరువాయి..)

చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామవా సులు పొంగులేటికి భారీ ర్యాలీతో ఘనస్వా గతం పలికారు. కోలాట నృత్యాల నడుమ క్రేన్ తో భారీ గజమాలను వేసి పొంగులేటిని సత్క రించారు. ఆయన రాక తమకెంతో సంతోష మని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. అనం తరం జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నుం చి కాంగ్రెస్ లోకి చేరిన ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లా డుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో ఇంది రమ్మ రాజ్యం వస్తుందని వచ్చిన వెంటనే రూ.5 లక్షలతో ఇళ్లు లేని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. వంటగ్యాస్ రూ.500కే ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. రైతన్నలకు రుణ మాఫీ బీఆర్ఎస్ చేసినా చేయకపోయినా రాబో యే తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖచ్చితంగా రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలి పారు. వృద్ధులకు కూడా ఆసరా కింద నాలుగు వేల రూపాయాలను అందిస్తామని పేర్కొన్నారు. మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజు లు వచ్చాయన్నారు. భద్రాచల రామున్నే మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రామసహాయం మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతా రాములు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను, కళ్లెం వెంకట రెడ్డి, వెంకట నారాయణ ఉన్నారు.



## ఖమ్మంలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖ మ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. పర్య టనలో భాగంగా జహీర్ పురలో మాజీ రాజ్య సభ సభ్యులు యలమంచిలి రాధాకృష్ణమూర్తి భార్య ఇటీవల చనిపోగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. రేవతిసెం టర్‌లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విక లాంగుల సంఘం నాయకుడు నాగరాజును పరామర్శించి ఓదార్చారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన రిటైర్డ్ టీచర్ల సమావే శంలో పాల్గొని ప్రసంగించారు. బాలపేట తండాలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. వారితో కలిసి సంప్రదాయ నృత్యం చేశా రు. మామిళ్లగూడెం, టేకులపల్లి, గోపాలపురం, గొల్లగూడెం ప్రాంతాల్లో జరిగిన ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకు మారి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్ర హ్మయ్య, గుమ్మా రోశయ్య, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, మాజీ కార్పొరే టర్ నాగండ్ల దీపక్ చౌదరి, చావా శివరామ కృష్ణ, మియాభాయ్, మైనారిటీ నాయ కులు ఇమామ్ భాయ్, ఎస్.కె. కరీం, దుంపల రవి, చింతమళ్ల గురుమూర్తి, తోట ప్రసాద్, అజ్మీరా అశోక్ నాయక్, స్వరూపరాణి, డీవీఎ ల్, వల్లెపు ఉపేందర్, యువనేత గోపి, ఉత్తేజ్, కాంపాటి వెంకన్న, కొడాలి గోవిందరా వు, గుడిపూడి రజనీకాంత్ ఉన్నారు.



# బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు





## టికెట్ ఎవరికి వచ్చినా బీఆర్‌యస్‌ను గెలిపించాలి: మదన్‌లాల్

- పెరుగు ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీలో 150 కుటుంబాలు చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మదన్‌లాల్

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం జిల్లా వైరా లో మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ టీపీకి చెందిన పెరుగు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం వైరా మాజీ శాసనసభ్యులు సమక్షంలో వైయస్ అర్ టిపి పార్టీలకు చెందిన సుమారు 150 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ బీఆర్ యస్ టికెట్ ఎవరికి వచ్చిన బీఆర్ యస్ అభ్యర్థి ని గెలిపించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ టి పి తో పాటు పలు పార్టీలకు చెందిన వారు పెద్ద ఎత్తున పార్టీలోకి చేరడం జరిగిందని వారికి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరపున స్వాగతం పలుకుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రతి గ్రామానికి అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయం ఒక పండగల ఉండాలని వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ ఉచిత కరెంటు ,ప్రాజెక్టుల నిర్మాణం, రైతుబంధు ,రైతు బీమా ,రుణమాఫీ లాంటి పథకాలను ఏర్పాటు చేసి అన్నదాతకు అండగా ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రంలో వ్యవసాయం ఒక పండగలా చూపెట్టారని తెలిపారు. అదే విధంగా ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇంటిపెద్దల కుటుంబాలను ఆదుకుంటున్నాడని, కుల వృత్తుల కోసం, ముస్లిం మైనార్టీల కోసం లక్ష రూపాయల పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ,తెలంగాణ రాష్ట్రంలోని దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో మూడోసారి కూడా బీఆర్ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ సంక్షేమమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మదన్ లాల్ తెలిపారు ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ఎంతోమంది ప్రాణాల సైతం కోల్పోయారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్యేయంగా తెలంగాణ వాదాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా ఎన్నో ఉద్యమాలు చేశారని ,రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమానికి పెద్ద పీట వేశారు అని తెలిపారు, 45 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చోటు చేసుకోలేదని తెలంగాణ ఇచ్చింది మేమే అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తెచ్చింది తెలంగాణ కోసం పోరాటం చేసింది తెలంగాణను ప్రజల జీవితాలు బాగు చేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేసుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలు తమ రాష్ట్రాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం లాంటి ప్రభుత్వం పాలన కొనసాగాలని బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని విషయాన్ని ఆయన తెలిపారు , .ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## చిరునోములలో కాంగ్రెస్ నుంచి 70 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరిక

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కమల్ రాజు, కొండబాల

**బోనకల్, కెరటం న్యూస్:** బోనకల్ మండలంలోని చిరునోముల గ్రామంలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నుండి 70 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ పార్టీలోకి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారి సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అత్యంత అభివృద్ధి చెందిందని ఈ అభివృద్ధిని చూసి మధిర నియోజకవర్గ వ్యాప్తంగా అశేషంగా ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని దానిలో భాగంగా ఈరోజు చిరునోముల గ్రామంలో 70 కుటుంబాలు చేరడం శుభ పరిమాణం అని పార్టీలో ఉన్న పాతవారు ఈరోజు పార్టీలో చేరిన కొత్తవారు కలిసికట్టుగా పనిచేసి భారత రాష్ట్ర సమితి పార్టీని మరింత బలవపేతం చేయాలని రానున్న మధిర అసెంబ్లీ ఎన్నికల్లో మధిర గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## రేజర్లలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో 25 కుటుంబాలు పార్టీలోకి..

**కెరటం న్యూస్, సత్తుపల్లి ప్రతినిధి:** రేజర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి యువతతో పాటు 25 కుటుంబాలు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారికి అభినందనలు తెలిపారు. చేరిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఉరకలెత్తే ఉత్సాహంతో బైక్ ర్యాలీతో, పులాభిషేఖంతో ఘన స్వాగతం పలికిన రేజర్ల గ్రామ యువత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడికమళ్ళ సందీప్(సిద్దు), మేకల రవి గద్దల నాగరాజు, తడికమళ్ళ అనిల్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన యువతతో పాటు 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరగా, వారందరిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు టిఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారికి యువకులు ఉత్సాహంతో గ్రామ శివారు నుండి బైక్ ర్యాలీతో జై సండ్ర, జై బిఆర్ఎస్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి కేసీఆర్ పాలన, సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సారధ్యంలో గ్రామ అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీతోనే మరింత అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని తెలిపి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, అత్మ చైర్మన్ వనమా వాసు, మండల నాయకులూ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, సత్తుపల్లి మండల భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, చింతల సురేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ మద్దికుంట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్, మిక్కిలి వెంకటేశ్వరరావు, నంద్యాల వెంకటరెడ్డి, ఎర్రబాబు, దేశిరెడ్డి నాగిరెడ్డి, రామాలయం చైర్మన్ గొర్ల చెన్నారెడ్డి, ఖమ్మంపాటి రాంబాబు, బొందల కోటేశ్వరరావు, ఆలయ చైర్మన్ చప్పల సోములు, దుగ్గిరాల రాంబాబు తదితరులున్నారు.





# ఎర్రా నరసింరావు వర్ధంతి ఘన నివాళులు







వనం నాగయ్య, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లా మహానాడు జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు "ఎర్రా నసింరావు గారికి పలువురు నివాళులు అర్పించి 7 వర్ధంతి జరిపిన మాల నాయకులు, సామాజిక ,అభ్యుదయ కార్యకర్తలు ,నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు, ప్రముఖ హైకోర్టు లాయరు తలమల హాసన్, తదితరులు ఎర్ర నర్సింహారావు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ముత్త మాల ప్రసాద్ అధ్యక్షత వహించారు. వారి సోదరులు ఎర్ర రమేష్ గంగాధర్, రాజేందర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆగస్టు నెలలో నే చుండూరులో మరణించిన దళితులకు, వర్గీకరణకు వ్యతిరేకంగా హైదరాబాదులో మరణించిన మాల మృతవీరులకు ,ఖమ్మం జిల్లాలో దళిత ఉద్యమంలో పనిచేసి మరణించిన వారికి, ప్రముఖ గాయకులు ప్రజా యుద్ధనౌక గద్దర్‌కి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. నివా ళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మా చర్ల క్రాంతి తదితర నాయకులు మాట్లాడుతూ ఎర్ర నరసింహారావు గారు సమాజంలో ఉన్న వ్యత్యాసాలను రూపుమాపి సమ సమాజం కోసం ఎన్నో త్యాగాలు చేసి సమాజ అభివృద్ధికి కృషి చేశారని వారి సేవలు ఎంత గొప్ప అని, వారు ఒక కులానికే కాక రాజకీయ పార్టీల అనుబంధంతోను, సామాజిక వర్గాలతోనూ సానిధ్యం తోగడిపారని భావితరాల వారు వీరు సేవలను గుర్తించి అనగారిన వర్గాల కోసం పరిశ్రమ చేయాలని, ఈ సందర్భంగా బేధాలు మరిచిపోయి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, దళితుల అంతా ఐక్యంగా ఉండాలని రాబోయే రోజులలో ఈ యొక్క రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, పౌర హక్కులను కాపాడుకోవాలని వీటికి వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలలో అందరూ కలిసకట్టుగా పాల్గొనాలని పలువురు వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సురేష్, మైనారిటీ హక్కుల పోరాట నాయకులు అబ్దుల్ రహమాన్ ,యూనిటీ మాల జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, లంబాడ హక్కుల పోరాట రాష్ట్ర నాయకులు బద్రు నాయక్, బ్యాక్ సొసైటీ నాయకులు లక్ష్మణ్ రావు, ప్రముఖ జర్నలిస్ట్ వనం నాగయ్య, ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న. బహుజన నాయకులు గుంతెటి వీరభద్రం, ప్రముఖ అంబేద్కరిస్టు. చిలకపత్తిని కనకయ్య, అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు, తెలంగాణ శ్రీనివాస్, రిటైర్డ్ వార్డెన్ జయరాజు, జమ్మి జైపాల్, అంబేద్కర్ ప్రజాసంఘ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు లింగాల రవికుమార్ ప్రసంగించారు. సతీమణి పూలమాలలుమాలలు వేసి నివాళులర్పించినారు విజయలక్ష్మి వారి బంధువులు మిత్రులు పాల్గొని నివాళులర్పించినారు. సమాజానికి సేవ చేసిన ఎర్ర నర్సింహారావు కుటుంబ సభ్యులను సత్కరించారు.

**ఎర్రా నరసింరావు స్మారక అవార్డు:** ఎర్ర నరసింరావు స్మారక కళ అవార్డును ప్రముఖ జానపద గేయ, రచయిత గాయకులు, కవులు ఆయన పాగి ఎంకన్నకి అందజేసి వారిని సన్మానం చేయడం జరిగింది.

**తీర్మానం..:** ప్రతి సంవత్సరం ఎర్రా. నరసింరావు వర్ధంతి ఆగస్టు నెల 12 న కార్యక్రమం జరపాలని వారి పేరు మీద ఒక" మెమోరియల్ ట్రస్టు ప్రారంభించాలని దీని ద్వారా ఆయన సేవలను ముందుకి తీసుకెళ్లాలని, ట్రస్ట్ బాధ్యతలు ముత్త మాల ప్రసాద్, ఎర్ర నరసింహారావు కుటుంబ సభ్యులు ఇతరులతో ఏర్పాటు చేయాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.



# శాంతి నగర్, ఏఎస్ఆర్ పూర్వసంఘం సజీవం



- అక్టోబర్ 1న మేఘా ఆత్మీయ కలియక
- సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ
- స్టీరింగ్ కమిటీ ఎన్నిక

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

శాంతి నగర్, ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు సంఘం సజీవంగా ఉండే విధంగా బైలా రూపొందించడం జరుగుతోందని పూర్వ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు, సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ అన్నారు. ఆదివారం శాంతినగర్ స్కూల్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది.కర్నాటి పాల్గొని ప్రసంగించారు.వివిధ వృత్తులు, ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు సుమారు 800 ల మంది ఇప్పటికే సమూహంలో చేరి సజీవ మైన సంఘం నిర్మాణం విషయంలో అమూల్య మైన అభిప్రాయాలు, సలహాలు అధిస్తున్న రు అన్నారు. అందరి ఆలోచన సూచనలు పరిగణ లోకి తీసుకొని అక్టోబర్ 1 న శాంతి నగర్ లో పూర్వ విద్యార్థుల మేఘా కలయిక ఏర్పాటు చేశాం అన్నారు.అందులో వచ్చిన అభిప్రాయం మేరకు ఆదివారం పూర్తి స్థాయి స్టీరింగ్ కమిటీ అన్నారు. బిన్న రాజకీయ,కుల,మత,ప్రాంతాల కు చెందిన వారు ఒక్క చోట కలిసేది ఒక్క రోజు కోసం కాదు అన్నారు.సంఘం సభ్యులు ఉన్న లేక పోయినా వారి కుటుంబ సభ్యులు కు అండ గా ఉండటం కోసం అన్నారు.అందరం చదువు కొనే రోజుల్లో లాగా ఒకే కుటుంబంగా ఉండటం తో సమాజానికి చెయ్య గలిగిన మంచి చేసే విధంగా దీర్ఘ కాల లక్ష్యం, భవిషత్ తరాలు కు మంచి సందేశం ఇచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి అన్నారు. 40 ఏళ్ల అనంతరం ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ కళాశాల వారు తమ కళాశాల లో సీట్లు లేవు అని బోర్డ్ పెట్టారని అన్నారు. పూర్వ వైభవం అది కూడా పూర్వ విద్యార్థి సంఘం ఏర్పాటు తరుణం లో రావడం హర్షణీయం అన్నారు.అందుకు కృషి చేసిన ప్రిన్స్ పాల్, అధ్యాపక బృందం కు అభినందనలు తెలిపారు.అనంతరం సమావేశం పూర్తి స్థాయి స్టీరింగ్ కమిటీ ఎన్ను కోవడం జరగింది.అక్టోబర్ 1 కార్యక్రమం కోసం సబ్ కమిటీ లు ఏర్పాటు స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యాలని,ఉదయం 10 గంటల నుండి సాయింత్రం 5వరకు మేఘా కలయిక నిర్వహించాలని తీర్మానం చెయ్యడం జరిగింది. సమావేశం క్రింది వారిని స్టీరింగ్ కమిటీగా ఏన్ను కోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా కర్నాటీ కృష్ణ,గౌరవ సలహా దారులుగా బానో త్ బస్కి నాయక్, మక్బుల్, వంజాకు లక్ష్మినారాయణ, విజయ్ పాల్టీరింగ్ కమిటీ అధ్యక్షులు గా బోగా గిరి,కార్యదర్శి గా తౌఫిక్ అహ్మద్,ఉపాధ్యక్షులు గా ఖలీక్, జయరాజ్, ఉమ్మినేని రాంబాబు, శనగపాటి మురళికృష్ణసహాయ కార్యదర్శి గా ఆమంచి శర్మ, గౌస్ టీచర్, మల్లయ్య, కోశాధికారిగా చంద్రశేఖర్,కార్యవర్గ సభ్యులుగా..గౌస్ భాయ్,బానోత్ చంద్రం, కొలిపాక గంగాధర్, కమర్తపు రవీందర్,పాలడుగు సత్యం నాయుడు,కొండా వెంకన్న,భూషణం,ఆది నారాయణ అయోధ్య, సంజీవ రావు, శ్రీనివాస్,పొట్ట బత్తిని శ్రీనివాస్,వెంకటేశ్వర్లు. అక్రమ్ అలీ,నవతా శ్రీను ఎన్నుకున్నారు.



## పార్టీలకు అతీతంగా తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్

# జేపీసీ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఆదివారం ఉదయం ఖమ్మం కృష్ణ నగర్ వీడివోస్ కాలనీ బీసీ జేపీసీ మీటింగ్ హాల్ వేదికగా, తెలంగాణ రాష్ట్రంలో దగాబడ్డ ముస్లింల హక్కుల సాధనకై మరియు, ముస్లిం సమస్యల పరిష్కారానికై ఖమ్మం లో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగిన ముస్లిం వ్యక్తులు మేధావులు సామాజికవేత్తలు తదితర ముస్లిం పెద్దల సమక్షంలో, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ ( జేపీసీ) రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ సలీం పాషా, రాష్ట్ర కో కన్వీనర్ షేక్ సైబాబ, రాష్ట్ర కోఆర్డినేటర్ యూనిస్ పర్వేజ్ ఆదేశాల మేరకు, తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్ (జేపీసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ ఎండి జమీల్ ,ఖమ్మం జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ రహమాన్, తదితర పెద్దల సమక్షంలో, ఖమ్మం జిల్లా జేపీసీ నూతన కమిటీ నిర్మాణం జరిగింది. కోఆర్డినేటర్లుగా ఎండి ముదసిర్ ఆలీ,ఎంఏ గఫార్, జిల్లా కో కన్వీనర్లుగా ఎండి జమాలుద్దీన్, సయ్యద్ రఫీ, షేక్ మస్తాన్ బి, గౌరవ సలహాదారులుగా యూసిఫ్ ఖాజా మహినుద్దీన్, డాక్టర్ ఖిజార్, ఎంఏ అబ్దుల్ అజీజ్, ఎంఏ నయుం, ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా షేక్ అప్జల్,షేక్ మన్సూర్ అలీ,అర్షద్,ఎస్డి సలీం,షేక్ నజీమా,ఎండి అబ్దుల్ రవుఫ్, డాక్టర్ మహమ్మద్ సాద్, అహ్మద్ పాషా,సయ్యద్ రేష్మ,ఎండి కరీమా బేగం,సయ్యద్ సుజా. రఫీ ఉన్నారు.

# పల్లె మంగమ్మకి ఘన నివాళులు

## నివాళ్లర్పించిన టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస రెడ్డి

పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

పాలేరు నియోజకవర్గం, తిరుమలయపాలెం మండలం, బచ్చోడు గ్రామనికి చెందిన నా క్లోజ్ ఫ్రెండ్ పల్లె గురవయ్య, తల్లి మంగమ్మ(90) గారు, అకాల మరణం చెందడంతో, బచ్చోడు వెళ్లి, వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పాలేరు నియోజకవర్గ ముద్దు బిడ్డ డా మద్ది శ్రీనివాస్ రెడ్డి గారు . ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది అరవింద్ రెడ్డి గారు, నా మిత్రులు ఇన్సూరెన్స్ ఏజెంట్ సంజయ్, ఇన్కమ్ టాక్స్ అడ్వకేట్ పున్న దుర్గా ప్రసాద్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రెబ్బ శ్రీను, శ్రీనివాస యాదవ్, బానోత్ హరినాద్ నాయక్, మంగు నాయక్, మద్ది గంగిరెడ్డి, ఉమా మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జహీరుద్దీన్ అలీఖాన్ సంస్కరణ సభ

## అందరూ తరలిరండి..: ఎల్‌హెచ్‌పీఎస్ ఉపాధ్యక్షుడు బానోత్ బద్రునాయక్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: ఉర్దూ జర్నలిజంలో కొత్త పుంతలతో సంచనాలను నమోదు చేసిన సియాసత్ దిన పత్రిక సంపాదకుడు సామాజిక తెలంగాణ స్థాపకుడు జహీరుద్దీన్ అలీ ఖాన్ సంస్కరణ సభను నేడు బి కే బజార్ కిమ్స్ హాస్పిటల్ దగ్గర ఉన్న లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహించినట్లు ఆ సంఘం ఉపాధ్యక్షుడు బానోత్ బద్రునాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు . తన తండ్రి అబిద్ అలీ ఖాన్ తరహాలో సామాజిక విలువలు కాపాడుతూనే ప్రజాస్వామిక ఉద్యమంలో ఆయన మమేకం కావడం జహీరుద్దీన్ అభ్యున్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు . ఈ సంస్కరణ సభకు అందరూ తరలిరావాలని కోరారు.

# సామాన్యుడి చేతిలో ఆయుధం సోషల్ మీడియా

- సోషల్ మీడియా జిల్లా నాయకులు వై విక్రం
- సోషల్ మీడియాని ఉపయోగించడంలో ఎలాంటి నిబంధనలు విలువలు పాటించని బిజెపి, ఆర్ఎస్ఎస్
- సమస్యల పరిష్కారం కోసం సోషల్ మీడియాని విరివిరిగా ఉపయోగించాలి
- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా వర్క్ షాప్‌లో మాట్లాడిన విక్రం, బషీరుద్దీన్



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సోషల్ మీడియా సామాన్యుడు చేతిలో ఆయుధమని దాన్ని సక్రమంగా ఉపయోగించి ప్రజల సమస్యల పరిష్కారానికి వాడాలని సోషల్ మీడియా జిల్లా నాయకులు వై విక్రమ్ అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ అధ్యక్షుడు జరిగిన డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వై. విక్రమ్ మాట్లాడుతూ సోషల్ మీడియాని ఎట్లాంటి విలువలు, నిబంధనలో పాటించకుండా ఆర్ఎస్ఎస్, బిజెపి వాళ్ళు ఉపయోగించి ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు నిజాలు చెప్పాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సోషల్ మీడియాని ఉపయోగించాలని ఆయన అన్నారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కొంతమంది యజమానులు, పార్టీలకు తొత్తులుగా మారుతున్న సందర్భంలో సోషల్ మీడియా సామాన్యుడు ఆయుధం అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ వర్క్ షాప్‌లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థి యువజన సమస్యల కోసం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ కార్యకర్తలు సోషల్ మీడియా ఉపయోగించుకోవాలని, వస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాలను ఉపయోగించాలని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సోషల్ మీడియా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోషల్ మీడియా కన్వీనర్ గా వేల్పుల మధు, కొ కన్వీనర్లుగా గడ్డం విజయ్ ,దిండు మంగపతి , యర్ర సాయి లతో పాటుగా ఉప్పల రమేష్, బత్తినేని రాంబాబు, విజయ్, ఉమేష్, మురళి ,లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సోషల్ మీడియా వర్క్ షాప్ లో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చింతల రమేష్, సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, శీలం వీరబాబు, పటాన్ రోషిని ఖాన్, సుజాత, పదముత్తుఉష, రావులపాటి నాగరాజు, దాసరి మహేందర్, సుభాష్ రెడ్డి ,శ్యామ్, పొన్నం మురళి ,నాగూర్ పాషా, చిత్తారు మురళి ,జక్కంపూడి కృష్ణ, కనపర్తి గిరి, రెహమాన్, ఎర్ర నగేష్, మంగయ్య, వర్షిత్ పాల్గొన్నారు.

### ధరావత్ రాంమ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో

## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు



వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం వైరా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు గారి ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా టైగర్, ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుకా చౌదరి గారి జన్మదినం సందర్భంగా వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ గారు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రాంమ్మూర్తి నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అనగానే వినిపించే పేరు ఫైర్ బ్రాండ్ శ్రీమతి రేణుకమ్మ అని, కేంద్ర టూరిజం మంత్రిగా ఉన్నప్పుడు టూరిజం బాగా అభివృద్ధి చెందిందని, అ ఘనత రేణుకా చౌదరి కే దక్కుతుందని, కేంద్ర మంత్రివర్యులుగా ఉన్నంతకాలం ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంగా నడిపించారని, ఖమ్మం అంటేనే రేణుకా చౌదరి గారని, రేణుకా చౌదరి అంటేనే ఖమ్మం అని, ప్రజల గుండెల్లో శాశ్వతముద్రను సంపాదించారని తెలియజేస్తూ, వైరా నియోజకవర్గ ప్రజల తరఫున, కాంగ్రెస్ నాయకుల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీకాంత్, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల పుల్లయ్య, రేచర్ల నాగేశ్వరావు, రేచర్ల విశ్వనాథం, పాణేం భాస్కర్, యామాల భాస్కర్, యామాల కిరణ్, అంబటిపూడి నాగరాజు, అబ్బూరి కాంతయ్య, గుత్తికొండ వినోద్, యామాల పరమేశ్వరరావు, గుత్తికొండ సతీష్, నంద్రు నాగరాజు, గుత్తికొండ ప్రవీణ్, యరమల కోటిరెడ్డి, కృష్ణ, దగ్గుపాటి రవి, పాగోలు హరీష్, సాయి కిరణ్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి చెస్ కు ఎంపికైన శ్రీ లాస్య

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్: ఖమ్మంలోని స్థానిక త్రివేణి స్కూల్ నందు ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయికి సెలక్షన్స్ నేడు ముగిసాయి ఈ పోటీల్లో అండర్ 11 విభాగంలో బి.శ్రీలస్య మొదటి స్థానాన్ని కైవసం చేసుకో గా కే కుశాలి రెడ్డి రెండవ స్థానాన్ని పొందింది చెస్ సెలక్షన్స్ అండర్ 7 విభాగంలో దక్షిత్ కుమార్, అండర్ 11 బాలుర విభాగంలో లోకేష్ త్రివేణి స్కూల్ పి గౌతమ్ శ్రీనివాస్ రెండవ స్థానాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి జోత్స్న గోపికృష్ణ పాఠశాల సిబ్బంది చార్లెస్ ముస్తఫా సార్ సందీప్ సందీప్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో జరిగే రాష్ట్ర పోటీల్లో ఖమ్మం జిల్లా తరఫున పాల్గొంటారు.

## అపదలో ఉన్న కుటుంబాలకు రాయల అండ

### పలు కుటుంబాలకు పరామర్శ, రూ. 5వేల చొప్పున 4కుటుంబాలకు ఆర్థిక సాయం..

పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి: పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లిలో ఇటీవల మరణించిన వాదగాని గంగయ్య,తల్లపల్లి బాలస్వామి,ఆచార్లగూడెం గ్రామం మరణించిన మార్తి క్రిష్ణయ్య,అమ్మగూడెం వసంశెట్టి రాములమ్మ ల చిత్ర పటాలకు టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, రూ. 5వేల చొప్పున నాలుగు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.సి అధ్యక్షులు బొడ్డు బోందయ్య, నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకురి నాగరాజు, ఉన్నం రాజశేఖర్,సర్పంచ్ కేతినేని వేణు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,మాగం సైదులు,గుగ్గిళ్ళ మోహన్, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు మోహన్, యడవల్లి నాగరాజు, ధరావత్ ఆనంద్, చిట్యాల రమేష్,గట్టిగుండ్ల విజయ్, గట్టిగుండ్ల తిరుపతిరావు పాల్గొన్నారు.



## మానవత్వం చాటిన ఎమ్మెల్యే సండ్ర

### క్షతగాత్రులను హాస్పటల్‌కు తరలింపు

సత్తుపల్లి, కెరటం న్యూస్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండే సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు మరోమారు గొప్ప మనసును చాటుకున్నారు. సత్తుపల్లి పట్నంలోని వేంసూరు రోడ్డు అర్బన్ పార్క్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు రోడ్డు ప్రమాదానికి గురవగా అటుగా వెళుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు వాహనాన్ని ఆపి హుటాహుటిన క్షతగాత్రులను స్థానిక హాస్పత్రికి తరలించి వైద్యుత్ తో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఈ ప్రోగ్రాం అంతా గురువుల ఆధ్వర్యంలో జరిగినందుకు ఆనందంగా ఉందని విద్యార్థులు అన్నారు. ఖమ్మం శ్రీ శ్రీ హోటల్ నందు ప్రగతి విద్యాలయం స్కూల్, కూసుమంచి,1994-95 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈరోజు మేమందరం కలిసి ఇంత పెద్ద ప్రోగ్రాం చేసుకున్నందుకు ఎంతో హ్యాపీగా ఉందని ఒకరినొకరు ఆనందంగా ఉందని కొన్ని ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా శాల్వాలతో సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురువులు కట్ట శేఖరరావు అర్వపల్లి వీరాస్వామి దేవాలపల్లి వెంకటరమణ ,మక్కాపల్లి రామకృష్ణ యాద్ విద్యార్థులు ఇంటూరి శేఖర్ రావు,రవీందర్ రెడ్డి, హనుమంత రెడ్డి,రాములు,గుండా భూపాల్ రెడ్డి శీలం మల్లయ్య మహిళ విద్యార్థులు యడవల్లి ఆదిలక్ష్మి, రావు లక్ష్మి,స్వామి (గోవిందమ్మ),సునీత విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.